DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 21-02-2026

# చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుస్థితి

## పలుమార్లు వార్తలు వచ్చినా స్పందన శూన్యం

- పలుమార్లు పత్రికల్లో వార్తలు వచ్చినా శాశ్వత పరిష్కారం లేదు
- ఆసుపత్రి ప్రాంగణంలో చెత్తాచెదారం, పెరిగిన పొదలు
- డీఎం & హెచ్ ఓ స్పందనపై గ్రామస్తుల అసంతృప్తి
- డాక్టర్ యమునా బాధ్యతపై ప్రశ్నలు

3







# కథ వెనుక కథలో టౌన్ ప్లానింగ్ అధికారే ప్రధాన సూత్రదారి ?

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని తూముకుంట వార్డు నంబర్ 300 పరిధిలో ప్రభుత్వ భూమిలో జరుగుతున్న భారీ షెడ్డు నిర్మాణం వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. గతంలో అక్రమ నిర్మాణాల్లో భాగంగా కూల్చివేసిన నిర్మాణం మళ్లీ అదే ప్రదేశంలో వేగంగా కొనసాగుతుండటంతో, స్థానికంగా "కథ వెనుక కథ"పై తీవ్ర చర్చ జరుగుతోంది అని తెలుస్తోంది నాలుగు నెలల క్రితం ఇదే నిర్మాణాన్ని నాలా ఆక్రమించిందని,ప్రభుత్వ భూమి లో ఉంది అని గుర్తించి అధికార యంత్రాంగం కూల్చివేసింది. అయితే తక్కువ వ్యవధిలోనే తిరిగి నిర్మాణాలు మొదలవడం, అంతేకాక వేగంగా పనులు సాగడం పట్ల ఆక్రమణ దారుల పంచన టౌన్ ప్లానింగ్ అధికారి ఉన్నారనే విమర్శలు మండల వ్యాప్తంగా కలకలం సృష్టిస్తున్నాయి ఈ అక్రమ నిర్మాణాల వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ విభాగం పై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో కూల్చివేతలో కీలకంగా వ్యవహరించిన అదే విభాగం, ఇప్పుడు నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం లక్షల్లో చేతులు మారాయని ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయి.అంతేకాదు అధికారుల అండ లేకుండా ఇంత భారీ నిర్మాణం జరగడం సాధ్యం కాదు" అనే అభిప్రాయాలు స్థానికుల నుండి వినపడుతున్నాయి.

## ప్రభుత్వ భూమిలో భారీ షెడ్డు నిర్మాణంలో అయనదే కీలక పాత్ర

- అక్రమార్కుల పంచన చేరి అనైతిక పనులు
- నాలా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన నో యాక్షన్
- టౌన్ ప్లానింగ్ మాటున ప్రభుత్వాదాయానికి భారీగా టోకరా
- అక్రమార్జనే లక్ష్యంగా అవినీతి పనులకు శ్రీకారం
- కీసర మున్సిపల్ శాఖలో అవినీతి తిమింగలం
- టౌన్ ప్లానింగ్ శాఖను భ్రష్టు పట్టించేందుకే కంకణం
- ఆయన చర్యలు చేపట్టాక 80% నిర్మాణం పూర్తి

2

- ఆయన చర్యలు తీసుకోక మునుపు నెలలో 30% నిర్మాణం జరిగితే
- పనులు పూర్తి చేసేందుకు ఆ అధికారి ఆధ్వర్యంలో రాత్రింబవలు నిర్మాణాలు
- అక్రమ నిర్మాణంలో ఆయన పాత్ర కాసుల వేటే.... నంటూ ఆరోపనలు
- గతంలో కూల్చిన అధికారి ఇప్పుడు కొమ్ము కాయడంలో ఆంతర్యం ఏమిటి

# నల్లబంగారంపై నిర్లక్ష్యపు నీడ !

- వెంకటాపూర్ లో "నల్ల బంగారం" ఎందుకు నిశ్శబ్దం?
- వెంకటాపూర్ "నల్ల బంగారం"పై ప్రభుత్వ మౌనం ఎందుకు?

5



# ఐటిడిఏలో ఏం జరుగు తుందో..?!!

- అవినీతి మయంగా మారిన గిరిజనభివృద్ధి పనులు,,
- అధికారులు చేతివాటం చూపుతున్నవైనం,,

8






# కథ వెనుక కథలో టౌన్ ప్లానింగ్ అధికారే ప్రధాన సూత్రధారి ?

## ప్రభుత్వ భూమిలో భారీ షెడ్డు నిర్మాణంలో అయనదే కీలక పాత్ర

అక్రమ కట్టడాలుగా తేల్చినా టౌన్ ప్లానింగ్ అధికారులు షెడ్డు నిర్మాణాలు ఆపడంలో జాప్యం చేయడం,కూల్చివేయ కుండ ఎందుకు మీనా మేసాలు లెక్కపెడుతున్నారన్నది ప్రధాన ప్రశ్న

ధనార్జనే ధ్యేయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమార్కుల పంచన చేరి వారు చేస్తున్న అనైతిక కార్యకలాపాలకు చేదోడు వాదోడుగా నిలుస్తు,అక్రమార్కులు ఇచ్చే ముడుపులో మత్తులో తూగుతున్నారనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి

కథ వెనుక కథలో ప్రభుత్వ భూమిలో జరుగుతున్న భారీ షెడ్డు అక్రమ నిర్మాణంలో టౌన్ ప్లానింగ్ అధికారే ప్రధాన సూత్రదారి అనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి ప్రభుత్వ భూమిలో భారీ షెడ్డు నిర్మాణంలో అయనదే కీలక పాత్ర వహించాడని అక్రమార్కుల పంచన చేరి అనైతిక పనులు చేస్తున్నారు అని విమర్శలు స్థానికంగా పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి నాలా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తో అక్రమార్కులు దగ్గర నుండి లక్షల్లో చేతులు మారాయని ఆరోపణలు ఉన్నాయి టౌన్ ప్లానింగ్ మాటున అనైతిక పనులకు ఆద్యం పోస్తూ ప్రభుత్వాదాయానికి భారీగా టోకరా వేస్తున్నారు అంటూ పలువురు బహిరంగంగానే ఆరోపించడం గమనార్హం అక్రమార్జనే లక్ష్యంగా అవినీతి పనులకు శ్రీకారం చుట్టి కీసర మున్సిపల్ శాఖలో అవినీ తి తిమింగలం గా పేరు తెచ్చుకున్న ఆ అధికారి పై సీబీఐ విచారణ జరపాలని మేధావులు డిమాండ్ చేస్తున్నారు.అక్రమార్కులకి చేదోడు వాదోడుగా ఉంటూ టౌన్ ప్లానింగ్ శాఖను భ్రష్టు పట్టించేం దుకే కంకణం కట్టుకున్నారని ఆరోపణలు అధికంగా వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారి చర్యలు తీసుకోని నోటీస్ లు ఇస్తామని చెప్పక ముందు నెలలో 30% నిర్మాణం జరిగితే చర్యలు చేపట్టాక 80% నిర్మాణం పూర్తి


పనులు పూర్తి చేసేందుకు ఆ అధికారి ఆధ్వర్యంలో రాత్రింబవలు నిర్మాణాలు దగ్గరుండి జరిపించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి అక్రమ నిర్మాణంలో ఆయన పాత్ర కాసుల వేటే....నంటూ ఆరోపనలు వస్తున్న నేపథ్యంలో ఉన్నత అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే గతంలో కూల్చిన అధికారి ఇప్పుడు అక్రమార్కులు కి కొమ్ము కాయడంలో ఆంతర్యం ఏమిటి




అనే ప్రశ్న తలెత్తుతోంది

కంచే చేనును మేసింది అన్న చందాగా ప్రభుత్వ ఆదయాన్ని కాపాడాల్సిన ఆ శాఖ అధికారులే కొందరు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికోడుతుండడం విశేషం. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడేందుకు ప్రవేశపెట్టిన హైడ్రా ప్రభుత్వానికి ప్రభుత్వాదయాన్ని గండి కొట్టే అక్రమార్కులను ఏరివేయడంలో నిరంతరంగా శ్రమిస్తూ,అక్రమార్కులకు వెన్నులో వణుకు పుట్టిస్తుంటే

మునిసిపల్ శాఖలోని టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అందుకు భిన్నంగా అక్రమార్కులు పెంచి పోషించి తయారు చేయడంలో కీలకపాత్ర పోషిస్తుందనడంలో ఈమధ్య జరిగిన కొన్ని సంఘటనలే నిదర్శనంగా నిలిచాయి. అసలు ఆ శాఖ అధికారుల పని తీరు టౌన్ ప్లానింగ్ శాఖకే మచ్చ తెచ్చేలా ఉంది, ధనార్జన ధ్యేయంగా ముందుకు సాగుతున్న కొందరు అవినీతి అధికారులు చేస్తున్న అవినీతి కార్యకలాపాలకు పూర్తిగా మునిసిపల్ శాఖ పైనే నమ్మకం సన్నగిల్లే పరిస్థితి ఏర్పడుతుంది.



టౌన్ ప్లానింగ్ అధికారి చర్యలు తీసుకోక మునుపు నిర్మాణ దశ(30%



టౌన్ ప్లానింగ్ అధికారి నిర్మాణాలు నిలిపివేస్తా అన్న తరువాత నిర్మాణ దశ (80%)





# చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుస్థితి –
# పలుమార్లు వార్తలు వచ్చినా స్పందన శూన్యం

- **పలుమార్లు పత్రికల్లో వార్తలు వచ్చినా శాశ్వత పరిష్కారం లేదు**
- **ఆసుపత్రి ప్రాంగణంలో చెత్తాచెదారం, పెరిగిన పొదలు**
- **డీఎం & హెచ్ ఓ స్పందనపై గ్రామస్తుల అసంతృప్తి**
- **డాక్టర్ యమునా బాధ్యతపై ప్రశ్నలు**
- **బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజల డిమాండ్**

**మంగపేట ఫిబ్రవరి 20డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని చుంచుపల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రస్తుతం అపరిశుభ్ర పరిస్థితులతో ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. గ్రామ ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందించాల్సిన ఈ కేంద్రం పరిసరాలు చెత్తాచెదారంతో నిండి ఉండటం, పొదలు విస్తరించి పెరగడం, సమస్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గతంలో కూడా ఈ పరిస్థితులపై పలు పత్రికల్లో కథనాలు వెలువడినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్తలు వచ్చిన ప్రతిసారి పరిశీలన పేరుతో అధికారులు వచ్చి వెళ్లిపోయారని, కానీ ప్రాంగణం శుభ్రపరిచే చర్యలు మాత్రం అమలులోకి రాలేదని వారు చెబుతున్నారు. రోజూ గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, సాధారణ రోగులు ఈ కేంద్రానికి చికిత్స కోసం వస్తున్నారు. అలాంటి ప్రదేశంలో పరిశుభ్రత లేకపోవడం ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతుందని ఆరోగ్య నిపుణులే చెబుతున్నారు. నిల్వ నీటితో దోమలు పెరిగే అవకాశం ఉండటంతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల వ్యాప్తి ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (DM&HO) దృష్టికి పలుమార్లు వెళ్లినా తగిన చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ యమునా కూడా ఆసుపత్రి పరిశుభ్రతపై మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినట్లయితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తుండగా, స్థానిక స్థాయిలో పర్యవేక్షణ లోపించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడటం విచారకరం. ఆరోగ్య కేంద్రం అంటే ప్రజలకు నమ్మకం, భరోసా. అలాంటి ప్రదేశం అపరిశుభ్రంగా ఉండటం ప్రభుత్వ ప్రతిష్టకే మచ్చ తెస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పూర్తిగా శుభ్రపరచి, బాధ్యులపై చర్యలు తీసుకుని ప్రజలకు భరోసా కల్పించాలని గ్రామ ప్రజలు గట్టిగా కోరుతున్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడడం అందరి బాధ్యత అని వారు స్పష్టం చేస్తున్నారు.





# రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు..

*లక్ష్మీదేవిపేటలో గ్రామ సర్పంచ్ బొమ్మ కంటి వంశావతి రమేష్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు గ్రంథాలయ కమిటీ చైర్మన్ బానోతు రవిచందర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.

లక్ష్మీదేవిపేట గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి గుడిచుట్టు ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూపాయలు 5లక్షలతో పనులకు భూమి పూజ చేసి ప్రారంబించారు. సమీపంలోని ముస్లిం మైనారిటీల మసీదు చుట్టూ ప్రహరీ నిర్మాణం 5లక్షల రూపాయలతో పనులను ప్రారంభించారు. గ్రామంలో సుమారు 35లక్షల రూపాయలతో 7 సీసీ రోడ్ల నిర్మాణాలకు పనులను ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ జిల్లా నాయకులు ప్రారంబించారు. 10 లక్షల రూపాయలతో పంట పొలాలకు వెళ్ళే 2 దారులకు మట్టి రోడ్ల పనులను ప్రారంబించారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు సుమారు 90 లక్షలతో పనులను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,వెంకటాపుర్ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ,యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మూడ్ వీరేశ్ నాయక్,మాజీ ఎంపీటీసీ భానోత్ భాస్కర్,ఉప



సర్పంచ్ కొండా తిరుపతి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సేద సారంగం, సీనియర్ నాయకులు గుంటొజు శంకర చారి,వార్డు మెంబర్స్ గోస్కుల వినయ్ మధ్యల రమేష్. సీనియర్ నాయకులు. బండ్ల రాజయ్య గాజవేణి రమేష్. రంగిశెట్టి రవి. కాసాని శ్రీహరి. చిర్ర వీరస్వామి. గాజర్ల సమ్మయ్య. చెవుల జనకరాజు. గట్టు శంకర్. యూత్ నాయకులు గాజర్ల చరణ్. తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయం సందర్శించిన ఇటలీ దేశస్తులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



ప్రపంచ ప్రసిద్ధి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయమును ఇటలీ దేశస్తులు శుక్రవారం సందర్శించారు. ఆలయ పూజారులు వారిని స్వాగతించి ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గైడ్ విజయ్ రామ శిల్పకళా సంపద గురించి వారికి వివరించారు.



# చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 21:**

ఈరోజు స్థానిక జిల్లా ఎన్నికల్లో భాగంగా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కొండపలకల నరేష్ నేను నాకు సహకరించినటువంటి బంధువులకు శ్రేయోభిలాషులందరికీ మరియు ఎలక్షన్ ఆఫీసర్స్ వచ్చినటువంటి కృష్ణదాస్యం గరిమెళ్ళ శ్రీనివాస్ గరిమెళ్ళ రమేష్ బండవరం సత్యనారాయణ మరియు నాకు సహకరించినటువంటి శ్రీహరి శ్రావణ్ అభి కిషోర్ కి వెంకన్న కి వేణు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న పాత్రికేయులు

**చింతకాని,ఫిబ్రవరి20,(డీడీ9 వార్త):**

ఖమ్మం కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు, నాగజ్యోతి దంపతుల కుమార్తె లిఖిత వివాహ వేడుక ఖమ్మంలో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో ఖమ్మం ఆర్డీవో జి నరసింహారావు,చింతకాని సీనియర్ పాత్రికేయులు నన్నక అప్పారావు, కాసిబొయిన రామారావు,అంబటి శాంతయ్య, చావా అరుణకుమార్,చిట్టూరు నరేష్,సురేందర్, గుడిది పిచ్చయ్య,మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ,ఆళ్ల పానకాలు,మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున పాల్గొన్నారు.



## సిసిఐ పత్తి పంట కొనుగోలు కేంద్రాన్ని మార్చి మొదటి వారం వరకు కొనసాగించాలి

- **తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కార్యదర్శి ఎండి అంజాద్ పాషా డిమాండ్.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు మండల కమిటీ సమావేశం మండల ఉపాధ్యక్షుడు బానోతు నారాయణసింగ్ అధ్యక్షతన సమావేశం జరిగింది ములుగు మండల కేంద్రంలో. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా హాజరై మాట్లాడుతూ... ములుగు జిల్లాలో సుమారు 35 వేల ఎకరాలలో పత్తి పంట సాగు అయిందన్నారు. ప్రతి పంట మార్చి మొదటి వారం వరకు పూర్తిగా చేతికి అచ్చే అవకాశం ఉందన్నారు. కావున ములుగు జిల్లాలో సీసీఐ ప్రతి పంట కొనుగోలు కేంద్రాన్ని మార్చి మొదటి వారం వరకు కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది. సీసీఐ కొనుగోలు కేంద్రం లేనిచో ములుగు జిల్లా రైతాంగం మద్దతు ధర రాక నష్టపోయే అవకాశం ఉందన్నారు. ములుగు జిల్లా అధికారులు చొరవతో సీసీఐ కేంద్రాన్ని మార్చి మొదటి వారం వరకు కొనసాగించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు వాంకుడదు వెంకట్రాం. రమేష్ శ్యాంసుందర్ ఐలయ్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టుదలతో ప్రయత్నిస్తే ఏ రంగంలోనైనా విజయం సాధ్యం ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట: ఫిబ్రవరి 20(డిడి9 వార్తలు)**

హైదరాబాద్ లో ఇటీవల నిర్వహించిన పాఠశాల స్థాయి క్రీడా పోటీలలో పరుగు పందెంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించి అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న కే. నాగరంజిత్ తన ప్రతిభను చాటిచెప్పాడు పాక్షికంగా వికలాంగుడు అయినప్పటికీ చదువుల్లోను ఆటల్లోను ముందంజలో ఉండడం అతని ధైర్యసాహసాలకు నిదర్శనం ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు పాఠశాల నందు ప్రత్యేకంగా విద్యార్థిని అభినందించారు అంగవైకల్యం ఏ పనికీ అడ్డుకాదని మనసులో నమ్మకం కృషి ఉంటే ఎలాంటి శిఖరాన్నైనా అధిరోహించవచ్చని ఆయన పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదలతో శ్రమిస్తే రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించగలరని తెలిపారు

అలాగే విద్యార్థిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అభినందించి నాగరంజిత్‌ను సన్మానించారు భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శన చేయడానికి అవసరమైన రన్నింగ్ క్రీడా సామగ్రి కొనుగోలు చేసేందుకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, వేల్పుల సత్యనారాయణ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# సందడిగా కృష్ణవేణి వికాస్ ఫేర్వెల్ డే!!

- **డ్యాన్సులతో హోరెత్తించిన విద్యార్థులు**
- **విద్యార్థుల కెరీర్‌కు దిశానిర్దేశం చేసిన అధ్యాపక బృందం**
- **భావోద్వేగాల మధ్య మధుర జ్ఞాపకంగా ఫేర్వెల్ డే**
- **క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు**
- **రామగుండం మేయర్ మహంకాళి స్వామి**

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 20 (డిడి9 వార్త):**

గోదావరిఖనిలోని ఆర్కే గార్డెన్స్ వేదికగా కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫేర్వెల్ డే వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యే భవిష్యత్తుకు పునాది అని, లక్ష్య సాధనలో విద్యార్థులు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో గౌరవ అతిథులుగా కార్పొరేటర్లు సాగి సంతోష్ కుమార్, ధూళికట్ట సతీష్, గట్ల రమేష్, ముస్తఫా, నాయకులు దాసరి విజయ్ పాల్గొని విద్యార్థులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవికుమార్ అలాగే డైరెక్టర్ జమున అధ్యక్షతన జరిగిన ఈ సభలో వారు మాట్లాడుతూ......తమ విద్యా సంస్థలో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ వెంకన్న, వైస్ ప్రిన్సిపాల్ నర్సింగ్ రావు పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలో లెక్చరర్లు తమ అనుభవాలను పంచుకుంటూ విద్యార్థుల పై చదువులకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమం చివరలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్యంగా సినీ గీతాలకు వేసిన డ్యాన్సులు సభికులను ఎంతగానో అలరించాయి. రంగురంగుల దుస్తుల్లో విద్యార్థులు డ్యాన్సులతో వేదికను హోరెత్తించగా, కేరింతలతో ఆర్కే గార్డెన్స్ మార్మోగిపోయింది. జూనియర్లు తమ సీనియర్లకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ జ్ఞాపికలను అందజేశారు. ఈ వేడుక విద్యార్థుల జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని, ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మేయర్, కళాశాల యాజమాన్యం ఆకాంక్షించారు. అధిక సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బంది సమక్షంలో ఈ వార్షిక వీడ్కోలు వేడుక అత్యంత కోలాహలంగా ముగిసింది.





# పంచాయతీరాజ్ శాఖ మంత్రి కి ఉద్యోగుల కృతజ్ఞతలు

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

ప్రజా ప్రభుత్వ ఏర్పాటు లో పంచాయతీరాజ్ లాంటి కీలక శాఖకు మంత్రి వర్యులుగా ఉన్న డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) పంచాయతి రాజ్ శాఖ ఉద్యోగుల ఎడల స్నేహభావంతో ఉంటూ, దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపెడుతున్నారు. గత పది సంవత్సరముల నుండి పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాల విషయంలో చొరవ చూపి వందలాది కుటుంబాలకు పెద్ద దిక్కు గా ఉండి దాదాపు 574 నియమకాలు చేశారు, 317 జీవో విషయంలో ఉద్యోగుల సర్దుబాటు, పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారంలో చొరవ చూపి వారికి అండగా ఉన్నారు,

చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులు 19/02/2026 రోజున ( 27) మంది డిప్యూటీ సీఈఓ లకు పదోన్నతి కల్పించి సీఈవోలుగా నియామకం చేశారు, (55) మంది మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు డిప్యూటీ సీఈవోలుగా పదోన్నతులు కల్పించారు, మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేస్తున్న సూపర్డెంట్ లకు దాదాపు (60) ఎంపీడీవోలుగా పదోన్నతుల కోసం కార్యాలయంలో కసరత్తు మొదలు పెట్టినారు. కార్యాలయాల్లో ఉద్యోగులు ఉత్సాహంతో పని చేయాలని ఆలోచనతో పదోన్నతులు కల్పిస్తున్నట్లు మరియు ఉద్యోగులకు న్యాయపరంగా రావలసిన ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్న పంచాయతీ రాజ్ మరియు




శిశు సంక్షేమ మంత్రివర్యులు గౌరవ. డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) కి తెలంగాణ పంచాయతీ రాజ్ ఉద్యోగుల పక్షాన ములుగు జేఏసీ కన్వీనర్ మడగురి నాగేశ్వరరావు మరియు పంచాయతీరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు బర్మావత్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వానికి ఆర్థిక భారం లేని ఎన్నో విషయాలు పరిశీలనలో ఉన్నట్లు మరియు సూపర్డెంట్ల కు రావలసిన గెజిటెడ్ హోదాను త్వరలో పరిష్కరించాలని వారు మంత్రి ని కోరినారు. నాగేశ్వరరావు మడుగురి JAC కన్వీనర్ మరియు ముఖ్య సలహాదారు పంచాయతీ రాజ్ ములుగు మరియు బర్మావత్ శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు పంచాయతి రాజ్ శాఖ, ములుగు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్

**చింతకాని,ఫిబ్రవరి20,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలోని ప్రముఖ వ్యాపారవేత్త వేముల శ్రీనివాసరావుసుగుణ దంపతుల కుమారుడు కిషోర్ కావ్యశ్రీ వివాహం కొదుమూరు జ్యోతి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు.ఈ వివాహానికి మధుర నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేర్పుల అనిల్ దంపతులు హాజరై నూతన వధూవరును ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో చింతకాని మొదటి వార్డు సభ్యులు వేముల కొండలరావు,(ఆకాష్) జంగాల ప్రకాష్,తలారి లక్ష్మణ నారాయణ, వేముల సతీష్,గోంగూర ఉపేందర్,వేముల సంతోష్,గంటెల కిరణ్, గుండెపోగు నరేష్,తలారి గోపి, బబ్లు,బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు,పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.





## మూడో విడతగా 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల – తెలంగాణకు రూ. 387.53 కోట్లు

- ఇంకా కేంద్ర వద్ద పెండింగ్లో రూ. 2000 కోట్లు
- పెండింగ్ నిధులను త్వరిత గతిన విడుదల చేయాలి- మంత్రి సీతక్క
- అప్పడే అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయి- మంత్రి సీతక్క

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
గ్రామ పంచాయతీల ఎన్నికలు పూర్తవడంతో, 15వ ఆర్థిక సంఘానికి సంబంధించిన పెండింగ్ నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఈ క్రమంలో మూడో విడతగా తెలంగాణ రాష్ట్రానికి రూ. 387.53 కోట్లను విడుదల చేసింది. దీంతో ఇప్పటివరకు రాష్ట్రానికి మొత్తం రూ. 1034.42 కోట్ల నిధులు అందాయి. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగేందుకు ఈ నిధులు కీలకంగా ఉపయోగపడనున్నాయి. ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, అంతర్గత రహదారుల మరమ్మతులు వంటి పనులకు ఈ నిధులను వినియోగిస్తారు. అయితే, తెలంగాణకు ఇంకా సుమారు రూ. 2000 కోట్ల మేర కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధులు పెండింగ్లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ నిధుల ఆలస్యం వల్ల కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రభావితమవుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగాలంటే నిధుల సమయానుకూల విడుదల అత్యంత అవసరమని ఆమె స్పష్టం చేశారు. ఇప్పటివరకు విడుదలైన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని, ముఖ్యంగా పెండింగ్ బిల్లుల చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని, అలాగే గ్రామాల్లో ప్రాధాన్యత కలిగిన మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, పారదర్శకతతో నిధుల వినియోగం, ప్రజలకు ప్రత్యక్ష లాభం చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి సీతక్క మరోసారి పునరుద్ఘాటించారు.

## ఐ.ఈ.డి పేలుడు.. సిఆర్పిఎఫ్ జవాన్ కు తీవ్ర గాయాలు..

**ఫిబ్రవరి 20 డిడి9 వార్త వెంకటాపు-రం.**
ఆపరేషన్ కగార్ 2 లో భాగంగా తీవ్ర గాయాలు అయిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. పామునూరు అటవీ ప్రాంతంలో కుంబింగ్ కి వెళ్లిన 39 బెటాలియన్ కు చెందిన నవజీద్ పాఠక్ కూంబింగ్ చేస్తున్న సమయంలో ఐఈడి బాంబు మీద కాలు మోపడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అతడిని హెలికాప్టర్లో వెంకటాపురం తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ లో వరంగల్ తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా కగార్ 2 లో భాగంగా మావోయిస్టులకి, భద్రతాబలగాలు కి మధ్యన యుద్ధ వాతావరణం నెలకొనడంతో.. ఏ క్షణాన ఏం జరుగుతుందో సరిహద్దు గ్రామ ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటున్నారు.

# ములుగు జిల్లాలో మానవతా ముద్ర

- భూక్య జంపన్న సేవలకు ప్రశంసల వెల్లువ



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
నేడు బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతం. నేడు జరిగిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరనికి ములుగు జిల్లా లోని వివిధ మండలంలోని వివిధ గ్రామాలనుండి 240 పైచిలుకు ప్రజలు ఒపీ చూపించుకోగ 38 మంది కి కంటి లోపాన్ని డాక్టర్లు గుర్తించి ఆపరేషన్ కొరకు హైదరాబాద్ లోని శంకర్ నేత్రలయానికి ప్రతేక బస్సు సహాయం తో పంపించడం జరిగి. భూక్య జంపన్న సేవా తపనతో జిల్లాలో ప్రత్యేక గుర్తింపు "పదవులు ఉన్నా లేకున్నా ప్రజల సేవే లక్ష్యం" అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న మరోసారి సేవా కార్యక్రమాలతో ముందుకొచ్చారు. ఇప్పటి వరకు 25 సార్లు మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది గ్రామీణ ప్రజల కంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న, మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. సృష్టిలో అన్నిటికంటే విలువైనది కంటిచూపు. "సర్వేంద్రియానాం నయనం ప్రధానం" అన్న నానుడిని సాక్షాత్కారం చేస్తూ, కంటి వెలుగు కోల్పోతున్న నిరుపేదలకు అండగా నిలవాలనే సంకల్పంతో జంపన్న వరుసగా 25 సార్ల ఉచిత కంటి వైద్య శిబిరాలుమరియు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. నేడు 25వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ములుగు ఎస్బిఐ రోడ్లోని జంపన్న కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఖరీదైన ఆపరేషన్లు చేయించుకోలేని వృద్ధులు, దూరప్రాంతాలకు వెళ్లలేని గిరిజన, గ్రామీణ ప్రజలకు స్థానికంగానే బీపీ, షుగర్ ఇతరేతారా పరీక్షలు, శస్త్రచికిత్సలు, నిర్వహించి కంటి లోపం వున్నవారికి ప్రతేక బస్సులో ఆపరేషన్ కొరకు హైదరాబాద్ లోని శంకర హాస్పిటల్ కు పంపించడం జరిగి. సమస్యను గుర్తించి కళ్లజోడులు ఉచితంగా అందించడం ద్వారా ఈ శిబిరాలు వారికి గొప్ప ఊరట కలిగిస్తున్నాయి. ఇప్పటికే వైల మంది లబ్ధిదారులు పరీక్షలు చేయించుకుని అవసరమైన చికిత్స పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం స్ఫూర్తిగా నిలిచిందని భూక్య జంపన్న పేర్కొన్నారు. అదే దిశగా అంధత్వ రహిత సమాజం లక్ష్యంగా ప్రతి ఒక్కరికీ కంటి వెలుగు అందించాలని జంపన్న కృషి చేస్తున్నారు.

**లబ్ధిదారుల వాయిస్:**
"ఇంతకాలం డబ్బుల్లేక చికిత్స చేయించుకోలేకపోయాం. ఇప్పుడు మా జిల్లాలోనే పరీక్షలు చేసి ఆపరేషన్ కూడా ఉచితంగా చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది," అని పలువురు వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. పదవుల కోసం కాదు, ప్రజల కోసం పని చేసే నాయకత్వం అరుదుగా కనిపిస్తున్న ఈ కాలంలో, భూక్య జంపన్న సేవా తపన ములుగు జిల్లాలో ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతోంది. ఆయన చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, మరెందరో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ క్యాలెండర్ ఆవిష్కరణ

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 21:**
ఈరోజు స్థానిక రామగుండం కమిషనరేట్. సిపి చేతుల మీదగా ఎన్ హెచ్ ఆర్ సి. క్యాలెండర్ ఆవిష్కరించారు అలాగే మన .ఏసీ పి .చేతుల మీదుగా అలాగే ఆర్ జి వన్ జిఎం చేతుల మీదుగా.పెద్దపెల్లి జిల్లా రామగుండం నగర కమిటీ పరిచయం అవుకుంటూ వీరి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ..జిల్లా అధ్యక్షులు. ఎజ్జ రాజయ్య మాట్లాడుతూ. ప్రజల హక్కులకు కార్మికులకు వారికి రావలసిన హక్కులు అలాగే వారికి ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూడాలని ఇకమీద ఎక్కడ అన్యాయాలు అక్రమాలు జరిగిన మీ దృష్టికి తీసుకొస్తాము అవి పరిష్కరించాలని వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. అలాగే వారు కూడా స్పందించి మా దృష్టికి వచ్చినయ్ తప్పకుండా పరిష్కరిస్తామని చెప్పడం బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కులు అందరికీ అందాలే ఫలాలని ఎవరికీ ఎలాంటి బాధలు కలగకుండా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి .ఇంజం సాంబశివరావు. జిల్లా అధ్యక్షులు ఎజ్జ రాజయ్య

అధికార ప్రతినిధి ఏ బాపురెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సందెల శ్రీనివాసు జిల్లా సలహాదారులు ముక్కెర రాజేశం జిల్లా ప్రచార కార్యదర్శి తాటిపాముల రాజ్యలక్ష్మి జిల్లా నాయకురాలు ఆరెపల్లి శ్రీదేవి రామగుండం నగర అధ్యక్షులు నూనెటి రామకృష్ణ టి శ్రీనివాస్ మీడియా కన్వీనర్ ప్రదీప్ కుమార్ నాయకులు ఎండి హైమద్ తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం

# ప్రతి ఒక్కరికి చేర్చాలి ఎమ్మెల్యే జారె

- అశ్వరావుపేట ని తెలంగాణ కి తొలిగడపగా నిలపాలి.....

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 20(డిడి 9 వార్త)**
అశ్వారావుపేట మున్సిపాలిటీ నూతన పాలకవర్గం మున్సిపల్ కార్యాలయంలో అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ మరియు కౌన్సిలర్లకుసందర్భంగా గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన బాధ్యత ఎంతో ఉన్నతమైందని ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం పట్టణ అభివృద్ధికి కట్టుబడి పని చేయడం ప్రతి ప్రజాప్రతినిధి కర్తవ్యం అని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు మున్సిపల్ కమిషనర్ నాగరాజు పర్యవేక్షణలో చైర్మన్గా జూపల్లి శశికళ, వైస్ చైర్మన్గా జూపల్లి రమేష్ , కౌన్సిలర్లుగా దేరంగుల ప్రసాద్, దగ్గుమాలి మౌనిక , చిన్నంశెట్టి శ్రీను, కట్టా సింధుజ, కొట్టే నాగసునీత,ఎస్.కె రెహనా, ఎస్.కె నూర్జహాన్, మిండా హరిబాబు,నార్లపాటి దివాకర్, నార్లపాటి మహేష్, తిరుమలశెట్టి వెంకన్నబాబు ,అట్టం రమ్య ,మోర్ల రాజేశ్వరి ,కారం కనకదుర్గ, దండాబత్తుల ఆదిలక్ష్మి , అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు ఎమ్మెల్యే జారే ..నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పట్టణంలో పారిశుద్ధ్యం తాగునీరు రహదారులు వీధి దీపాలు పేద మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా బాధ్యతాయుతంగా సేవ చేయాలని తెలియజేశారు





## ఈనెల 23న సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న

**పాలకుర్తి ఫిబ్రవరి 20(డిడి 9 వార్త)**

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈనెల 23న పాలకుర్తిలో అధికారికంగా నిర్వహించే నియోజకవర్గస్థాయి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న గిరిజనులకు సూచించారు శుక్రవారం మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల విజయవంతం కోసం గిరిజన ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులతో కలిసి డి ఆర్ డి ఓ పి డి వసంతతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో డిఎస్ వెంకన్న మాట్లాడుతూ జయంతి వేడుకలకు నియోజకవర్గంలోని గిరిజన ప్రజాప్రతినిధులందరికీ సమాచారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు గిరిజనులతో జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించాలన్నారు సేవాలాల్ జయంతి సందర్భంగా గిరిజన ప్రజాప్రతినిధులు అందరిని సన్మానించుకోవాలని సూచించారు. అనంతరం పాలకుర్తిలో నిర్మిస్తున్న సేవాలాల్ ఆలయాన్ని సందర్శించి పరిశీలించారు జయంతి వేడుకలను విజయవంతం చేసేందుకు ఇదే ఆహ్వానంగా గిరిజనులందరూ స్వీకరించాలని సూచించారు గిరిజనులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్డీవో డీఎస్సీ వెంకన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తహసీల్దార్ సూత్రం సరస్వతి, పాలకుర్తి ఎంపీడీవో వర్కల వేదవతి, గిరిజన నాయకులు ధారావత్ సురేష్ నాయక్, లావుడియా భాస్కర్ నాయక్ లతోపాటు సర్పంచులు, మాజీ సర్పంచులు, నియోజకవర్గంలోని తహసిల్దార్లు పాల్గొన్నారు

## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

**మంగపేట ఫిబ్రవరి 20డీడీ 9 వార్త**

బుచ్చంపేట: మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన శేరు నర్సింహారెడ్డి అనారోగ్యానికి గురై ప్రస్తుతం వరంగల్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ యువకులు గ్రామ వాట్సాప్ గ్రూప్‌లో పంచుకోగా, స్పందించిన సభ్యులు మరియు దాతల సహకారంతో మొత్తం ₹53,500/ నగదు సేకరించారు. సేకరించిన నగదును శుక్రవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ, తన ఆరోగ్యం మెరుగుపడేందుకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ మల్లారెడ్డి, మద్దెల లక్ష్మయ్య, ఉగ్గుమల్ల గణేష్, పిట్టల బాలకృష్ణ, మండల రమేష్, పూజారి యాకంతం తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థుల ఐక్యత, మానవతా దృక్పథం మరోసారి వెలుగుచూసిన ఈ ఘటన గ్రామంలో సానుకూల వాతావరణాన్ని నెలకొల్పింది.



# స్టేషన్ ఘనపూర్ ను మాడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

- **త్రాగు నీరు, పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యత.....**
- **2050అవసరాలకు తగ్గట్లుగా త్రాగు నీటి సరఫరా కోసం డీటేయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేయాలని నిర్ణయం....**
- **50కోట్లకు సంబంధించిన అన్ని పనులకు మార్చి నాటికి టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించాం.....**
- **సోమవారం వరకు పారిశుధ్య కార్మికులు 3నెలల జీతాలు....**
- **అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు పాలన అందించాలి.....**
- **నేను ఎమ్మెల్యే గా ఉన్నన్ని రోజులు అవినీతికి ఆస్కారం లేదు.....**
- **ప్రజలకు నిజాయితీగా సేవలు అందించాలి.....**
- **మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.**




**జనగామ ఫిబ్రవరి (20 డిడి 9 వార్త)**

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ మొదటి పురపాలక సంఘం సర్వసభ్య సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి గారు, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలపై, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్యం సమస్యల పరిష్కారానికి పలు ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

*ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ...

పార్టీలకు అతీతంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని అన్నారు. స్టేషన్ ఘనపూర్‌ను 'మోడల్ మున్సిపాలిటీ'గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేయాలని, చేపట్టే ప్రతి అభివృద్ధి పని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను నోటి మాటగా కాకుండా డాక్యుమెంటేషన్‌తో అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని 18 ప్రధాన అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగిందని తెలిపారు. ప్రజాప్రతినిధులు నిత్య విద్యార్థుల్లా పనిచేస్తూ అభివృద్ధి సాధించాలని హితవు పలికారు.

మున్సిపాలిటీకి వచ్చిన రూ.50 కోట్ల నిధులను ప్రాధాన్యత క్రమంలో వినియోగించి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. డ్రైనేజీ సమస్యలు, అంతర్గత రోడ్ల మరమ్మతులు, వీధిదీపాల ఏర్పాటు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ....

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని మాడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మనందరి లక్ష్యం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. వచ్చే 5ఏళ్లలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా ఏర్పాటు చేయయాలని అందుకు ప్రజలు, అధికారులు సహకరించాలని తెలిపారు. ముఖ్యంగా అత్యధిక ప్రాధాన్యతగా త్రాగు నీరు, పారిశుధ్య పనులపై ఎక్కువ దృష్టి సారించాలని అన్నారు. 2050 అవసరాలకు అనుగుణంగా త్రాగు నీటి సరఫరాపై డీటేయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ రూపొందించాలని అధికారులకు సూచించారు. అదేవిదంగా ప్రస్తుత అవసరాలకు అవసరమైన చర్యలు వేంటనే చేపట్టాలని ఆదేశించారు. మున్సిపాలిటీకి మంజూరు అయిన 50కోట్ల పనులకు సంబంధించి మార్చి మొదటి వారం నాటికి అన్ని అనుమతులు తీసుకొని టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు.

వార్డు కౌన్సిలర్లు మీమీ వార్డులలో క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి 50లక్షల రూపాయల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అలాగే వార్డుకు 30ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి లిస్ట్ తయారు చేయాలని తెలిపారు. ఎన్నికలతోనే రాజకీయాలు అయిపోయాయని ఇప్పుడు రాజకీయాలకు అతీతంగా వార్డులను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామని ఇందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. సోమవారం నాటికి పారిశుధ్య కార్మికులకు 3నెలల జీతం అందించనున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ....

ఎక్కడైనా మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత నిధులు వస్తాయి కానీ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి మాత్రం ముందుగానే 50కోట్ల రూపాయల నిధులు వచ్చాయని అన్నారు. ఈ 50కోట్ల పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టడంతోపాటు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. వార్డులలో అన్ని పనులు ఒకేసారి చేపట్టాలెమని అలా చేస్తే ఏ పనిని కూడా పూర్తి చేయలేమని అన్నారు కావున ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాలని తెలిపారు. అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా చూసుకోవాలని, వార్డు కౌన్సిలర్లు, అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి పారిశుధ్య ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్, ఆర్డీఓ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, మున్సిపల్ చైర్మన్ వినయ్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాడ్వాయి ఏజెన్సీలో పర్యటించిన మడెపూర్ణిమ...!!

- **ఆదివాసీల సమస్యలను అడిగితెల్సుకున్నవైనం,,,**
- **ఫంబాపురంలో మేడారం ట్రస్టుబోర్డు మాజిచైర్మెన్ కుటుంబం పరమార్శ,,,**
- **అందరం ఐక్యంగా ఉంటెనె సమస్యలు పరస్కారం,,**
- **ములులుగు జిల్లా కాంగ్రెసుపా ర్టిసీనియర్ నేతమడెపూర్ణిమ**

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9వార్త ఫిబ్రవరి 20**

ఏజెన్సిప్రాంతమైన తాడ్వాయి మండలంలోని గ్రామాలలొ విస్త్రుతంగా పర్యటించారు, పంబాపురం,,నర్సాపురం, కాటాపురం,,గంగారం తాడ్వాయి గ్రామాల ప్రజలను కలుసుకున్నారు మేడారం ట్రస్టు మాజి చైర్మెన్ నాలికన్నయ్య కుటుంబాన్ని సందర్సంచి కుటుంబాల సబ్యులను పరమార్శించారు,,అందరు అండగా ఉంటారని తెలిపారు, చేదొడు ,,వాదొడుగా ఉంటామని నాయకులు,, ప్రజాప్రతినిధులు సాయుధ సాకారాలు చేయలన్నారు, గిరిజనులను కలుసుకుని సమస్యలను అడిగితెలుసుకున్నారు వ్యవసాయం సాగుబడి ఈ ఏడాది ఏవిధంగా ఉంది పంట పొలాలకు సాగునీటి పారకం చెరువులు,,కుంటలు ఏవిధంగా ఉన్నాయి,,సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెల్లి పరిస్కరించె విధంగా కృషిచేస్తారన్నారు ప్రజాప్రతినిధుల దృష్టికితీసుకెల్లినా సమసిపోతాయన్నారు కాంగ్రెసుపార్టీ సీనియర్ నాయకురాలుగా గ్రామాలలో పర్యటించి అభివృద్ధికి దోహదపడే విధంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు ఆదివాసీలు అవగాహనతొ చైతన్యమైతె ఒకరిపై ఆదారపడకుండా సమస్యలను పరిస్కరించుకోవచ్చన్నారు,,మేడారం



ట్రస్టుబోర్డుచైర్మెన్ గా ఉన్నప్పుడు నాలికన్నయ్య చాలాగ్రామాల ప్రజలకు చేయుతనిస్తు,,కాంగ్రేసుపార్టి అభివృద్ధికి ఎనలేని సేవలను చేసారని మడేపూర్ణిమ తెలిపారు, జిల్లావ్యాప్తంగా అన్నిమండలాలలొ పర్యటుస్తు ప్రజలను, ఆదివాసీలను కలుసుకోవడం మాట్లాడటం చేస్తున్నాట్లు తెలిపారు,,

# నల్లబంగారంపై నిర్లక్ష్యపు నీడ !

- **వెంకటాపూర్‌లో "నల్ల బంగారం" ఎందుకు నిశ్శబ్దం?**
- **వెంకటాపూర్ "నల్ల బంగారం"పై ప్రభుత్వ మౌనం ఎందుకు?**
- **కోట్ల రూపాయలు ఖర్చు... ఫలితం శూన్యం! ఓపెన్‌కాస్ట్ మైనింగ్ ఎప్పుడు?**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ మండల కేంద్రం పరిసర ప్రాంథాలకు,

వందేళ్ల చరిత్ర కలిగిన బొగ్గు గనుల అన్వేషణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన గియాలాజికల్ సర్వేఆఫ్ ఇండియా పలు దఫాలుగా సర్వేలు నిర్వహించి, భూగర్భంలో ఉన్న బొగ్గు నిల్వలు అత్యుత్తమ నాణ్యతతో ఉన్నట్లు నివేదికలు సమర్పించినట్లు సమాచారం. కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేసిన తరువాత కూడా ఓపెన్‌కాస్ట్ మైనింగ్ ప్రారంభం కాకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది.

**ప్రకటనలే పరిమితం... పనులు ఎక్కడ?**

గతంలో అనేకసార్లు "త్వరలో ఓపెన్‌కాస్ట్ ప్రారంభం" అంటూ అధికారిక ప్రకటనలు వెలువడ్డాయి. అయితే ఆ ప్రకటనలు పత్రికలకే పరిమితమైపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. భూముల సేకరణ, రోడ్డు నిర్మాణం, పరిహారం చెల్లింపుల విషయాల్లో సరైన పారదర్శకత లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రాజకీయ అడ్డంకులేనా?**

బొగ్గు వెలికితీత ప్రారంభమైతే వెంకటాపూర్, మండల పరిధిలోని పలు గ్రామాలకు ఉపాధి అవకాశాలు, స్థానిక వ్యాపారాలకు ఊతం, మౌలిక వసతుల అభివృద్ధి జరుగుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ పనులు ముందుకు సాగకపోవడం వెనుక రాజకీయ ఒత్తిడులున్నాయా? అన్న సందేహం వ్యక్తమవుతోంది.

**యునెస్కో కారణమా?**

కొంతమంది అనధికారికంగా "యునెస్కో బృందం వచ్చినందున ఓపెన్‌కాస్ట్ నిలిపివేశారని" చెబుతున్నారని వినిపిస్తోంది. అయితే యునెస్కో అభివృద్ధికి వ్యతిరేకం కాదని, పర్యావరణ పరిరక్షణతో కూడిన సమతుల అభివృద్ధిని మాత్రమే ప్రోత్సహిస్తుందని నిపుణులు అంటున్నారు. అయితే అధికారికంగా ఈ అంశంపై స్పష్టత లేకపోవడం గందరగోళానికి దారితీస్తోంది.

**భూముల పరిహారం వివాదం**

రోడ్డు నిర్మాణం, ప్రాజెక్టు అవసరాల కోసం కొంతమందికి ప్రభుత్వం నామమాత్రంగా చెల్లింపులు చేసినా, సరైన మార్కెట్ ధర ఇవ్వలేదని గతంలో ఆరోపణలు వచ్చాయి. దీనివల్ల రైతులు, భూమి యజమానులు అసంతృప్తిగా ఉన్నారు.

**ప్రజల ప్రశ్న ఇదే...**

కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉత్తమ నాణ్యత గల బొగ్గు ఉందని నిర్ధారణ అయిన తరువాత

ఉపాధి అవకాశాలు కల్పించే ప్రాజెక్టు సిద్ధంగా ఉన్నప్పుడు ఎందుకు పనులు పురోగతి జరగడం లేదు.

**ఎందుకు పనులు ప్రారంభం కావడం లేదు?**

నల్ల బంగారం వెలికితీయడం ద్వారా నిరుపేద, బడుగు బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ప్రజలు విశ్వసిస్తున్నారు. వెంటనే స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించి, పారదర్శకంగా పనులు ప్రారంభించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




## వినియోగదారులకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అండగా ఉంటుంది

- **తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి**
- **బ్యాంక్ చైర్మన్ చేతుల మీదగా నూతన జెసిబిని అందుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి**

**కొత్తూర్ ఫిబ్రవరి 20 ( డిడి 9 వార్తా ప్రతినిధి )**

హైదరాబాదులోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మహబూబ్ నగర్ రీజినల్ మేనేజర్ ఎల్ శిలా, మహబూబ్ నగర్ బిజినెస్ మేనేజర్ పి కిషోర్, కొత్తూరు బ్రాంచ్ మేనేజర్ కే ఉదయ శ్రీ సహకారంతో నూతన జెసిబిని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి కొనుగోలు చేశారు.
ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ శ్రీ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ గ్రామీణ బ్యాంకు డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లు ఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు. వివిధ రకాల గవర్నమెంట్ స్కీమ్స్ (ఎమ్మెస్‌యమ్మి) మైక్రో స్మాల్ యూనిట్స్ ద్వారా బిజినెస్ లోన్లు విరివిగా అందజేస్తున్నట్లు వారు తెలిపారు. కొత్తగా సహస్ర స్కీం ద్వారా అత్యధిక వడ్డీ రేట్లు ఇస్తున్నామని బ్యాంక్ చైర్మన్ ప్రతాపరెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ కి,బ్యాంక్ మేనేజర్ కి, శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ముగిసిన గ్రామపంచాయతీ వార్డు సభ్యుల శిక్షణా తరగతులు

- **శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ఇంచార్జి ఎమ్ పి డి ఓ పల్నాటి.వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించిన ఉప సర్పంచ్ & వార్డు సభ్యులు.**

**మణుగూరు. ఫిబ్రవరి 20 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. కొత్తగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిన సంగతి విదితమే. మణుగూరు మండలంలో ఉన్నటువంటి 14 గ్రామ పంచాయతీలకు చెందిన 132 మంది సభ్యులకు గుట్ట మల్లారంలో గల రైతు వేదికలో ఈనెల 16వ తారీకు నుంచి 20వ తారీకు వరకు ఇంచార్జి ఎంపీడీవో వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఐదు రోజులపాటు జరిగిన శిక్షణ తరగతుల్లో వివిధ శాఖల అధికారులు, టి ఓ టి లు పాల్గొని వార్డు సభ్యుల యొక్క విధులు, అధికారాలు పంచాయతీకి సంబంధించిన అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న కూనవరం గ్రామపంచాయతీ మూడవ వార్డు సభ్యులు మిడిదొడ్డి (లోకేష్) లోకనారాయణ మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగిన శిక్షణ కార్యక్రమాలు వార్డు సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని గ్రామపంచాయతీకి సంబంధించిన అన్ని విషయాలు కూలంకషంగా తెలుసుకోవడం జరిగిందని ఈ కార్యక్రమాలు నిర్వహించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు గారు. ట్రైనింగ్ అధికారులు, సమితి సింగారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,రైతువేదిక ఇన్చార్జ్ లక్ష్మణరావు గారు, కంప్యూటర్ ఆపరేటర్లు, మండలంలోని 14 గ్రామ పంచాయతీల వార్డు మెంబర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.అనంతరం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు అందరూ కలిసి ఎంపీఓ వెంకటేశ్వరరావును శాలువా తో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలను తెలియజేయడం జరిగింది.





## సోషల్ మీడియా రివ్యూ" మీటింగ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

**మణుగూరు. ఫిబ్రవరి 20 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) నందు శుక్రవారం నాడు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా మరియు యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో పినపాక నియోజకవర్గ శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సోషల్ మీడియా పాత్ర కీలకమని పేర్కొన్నారు. పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, యువతను చైతన్యపరచడం మరియు ప్రజా సమస్యలపై సమయానుకూలంగా స్పందించడంపై యువజన శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి యువత ముందుండాలని, సోషల్ మీడియా వేదికలను సమర్థంగా వినియోగిస్తూ ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయాలని పిలుపునిచ్చారు.

## ఇన్ఫోసిస్ ఆర్గనైజేషన్ విద్యార్థులకు చేయూత విద్యార్థుల కొరకు మూడు కంప్యూటర్ సిస్టంలను అందించిన సంస్థ

**జనగాం ఫిబ్రవరి 20(డిడి 9 వార్త)**

జనగాం ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్ఫోసిస్ సంస్థ అధిపతుల సుధా నారాయణమూర్తి ఆశయాల మేరకు హైదరాబాద్ ఇన్ఫోసిస్ సంస్థలో పనిచేస్తున్న రాపాక నాగరాజు మరియు స్వాతి దంపతులు కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కొరకు మూడు కంప్యూటర్ సిస్టమ్ లను ఇన్ఫోసిస్ కంపెనీ నుండి అందించడం జరిగింది కంప్యూటర్ల అందించిన స్వాతి మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిన ఈ ప్రాంతంలో ఉన్న కళాశాల విద్యార్థులకు కంప్యూటర్స్ అందించడం నాకు ఎంతో గర్వకారణంగా సంతోషంగాను ఉంటుందని నేటి కాలంలో కంప్యూటర్స్ విద్య ఎంతో అవసరం అని భవిష్యత్తులో మరికొన్ని కంప్యూటర్స్ అందీయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో

కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని అన్నారు. అలాగే మూడు కంప్యూటర్లను కళాశాలకు అందించడానికి కృషిచేసి విద్యార్థుల అభివృద్ధిలోపాలుపంచుకోవడంతో రాపాక నాగరాజు స్వాతి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో లయన్ క్లబ్ నుండి గంగిశెట్టి ప్రమోద్ కుమార్, మాశెట్టి సంతోష్, రామిని జగదీష్, పడకంటి రవీందర్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు కంప్యూటర్ అందించిన ఇరువురు దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది





# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం... పేదల ముఖాల్లో చిరునవ్వులు

- **ప్రజా ప్రభుత్వంతో పేదల జీవితాల్లో ఆనందం:బీపీ నాయక్**

**బోనకల్,ఫిబ్రవరి20,(డీడీ9 వార్త):**
ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు ముక్కానీ జానకమ్మ,ముక్కానీ నారమ్మ ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ పాల్గొన్నారు,ఈ సంధర్బంగా బీపీ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్లు పథకం నిజంగా పేదల జీవితాల్లో ఆత్మ గౌరవాన్ని, సౌకర్యాన్ని తీసుకొస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో ఈ పథకం అమలవుతోంది. ఇప్పటికే లక్షలాది ఇళ్లు నిర్మాణం పూర్తయ్యాయి, గృహప్రవేశాలు జరుగుతున్నాయి - ఇది కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని నిరూపిస్తోంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి,ఉపాధ్యక్షులు బానోత్ జ్వాల, కుటుంబ సభ్యులు ముక్కానీ రాము,ముక్కానీ శ్రీను, ముక్కానీ హైమావతి,ముక్కానీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టు – మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను వెంటనే విడుదల చేయాలి

- **నిమ్మగడ్డ ప్రవీణ్, బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు**

**మంగపేట ఫిబ్రవరి 20డీడీ 9వార్త**
అదిలాబాద్ సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న దళిత నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ని వెంటనే విడుదల చేయాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ములుగు జిల్లా నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్ డిమాండ్ చేశారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను గెలిపించుకోవడానికి ఉద్దేశపూర్వకంగా అక్రమ కేసులు పెట్టి బాల్క సుమన్ ని జైలుకు పంపించారని ఆయన ఆరోపించారు. “అంత మాత్రాన క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ సొంతం కాదు. రాబోయే ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే, ఎగిరేది గులాబీ జెండానే” అని తెలిపారు. మంత్రి వివేక్ చెన్నూర్‌లో కుట్రలు పన్నుతున్నారని విమర్శిస్తూ, వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలు బాల్క సుమన్ నే గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య రాజ్యమా లేక కాంగ్రెస్ పార్టీ అరాచక పాలననా అని ప్రశ్నించారు. ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదని, మోసపూరిత హామీలతో గద్దెక్కిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని నిమ్మగడ్డ ప్రవీణ్ హెచ్చరించారు.



# కళాశాల భవనం పైనుంచి దూకి ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- **ఫిజిక్స్ సబ్జెక్టులో మార్కులు తక్కువ వచ్చాయని మందలించిన ఉపాధ్యాయురాలు**
- **తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన విద్యార్థిని**
- **పైనుంచి దూకడంతో విద్యార్థినికి తీవ్ర గాయాలు**

**బోనకల్,ఫిబ్రవరి20,(డీడీ9 వార్త):**
మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న చెరువు మాదారం గ్రామానికి చెందిన పి సమీరా అనే విద్యార్థిని శుక్రవారం కాలేజీ భవనం పై అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.కళాశాలలో ఫిజిక్స్ బోధిస్తున్న ఉపాధ్యాయురాలు ప్రీ ఫైనల్ లో ఫిజిక్స్ సబ్జెక్టులో సమీరాకు మార్కులు తక్కువ వచ్చాయని తిట్టడంతో తీవ్ర మనస్థాపానికి గురై భవనంపై పైనుంచి దూకినట్లు తెలిసింది,తీవ్రంగా గాయపడిన బాలికను వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స అనంతరం సమీరాకు మోకాలు దగ్గర గాయంతో పాటు,వెన్నుపూసకు కూడా గాయం కావడంతో ప్రభుత్వ ఆస్పటల్ నుండి ప్రైవేటు హాస్పటల్ కు తరలించారు.విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ ఆర్ రమాదేవి,మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానికి గల కారణాలు విద్యార్థులను,ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు.

కళాశాల ప్రిన్సిపాల్ వివరణ:ఇదే విషయమై కళాశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా విద్యార్థులందరూ కళాశాలలో క్లాసులు జరుగుతున్న సమయంలో సుమారు 11 గంటల సమయంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న సమీరా ఫైనల్ పరీక్షలు సీసీ కెమెరాలు ఆధ్వర్యంలో పకడ్బందీగా ఉంటాయని అందరూ కష్టపడి మంచిగా చదవాలని తెలపడంతో,ఆందోళన చెందిన ఆమె భవనం పైనుంచి దూకినట్లు తెలిపారు.వెంటనే సమీరాను ఆసుపత్రికి తరలించి,ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించామన్నారు.





# ఉచిత క్షయ నిర్ధారణ పరీక్షలు..

- **148 మందికి ఏఐ చెస్ట్ పరీక్షలు..**

**ఫిబ్రవరి 20 డిడి9 వార్త వెంకటాపురం.**
వెంకటాపురం మండలంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెంకటాపురం సెక్టర్ గ్రామం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలో క్షయ నిర్ధారణ కోసం ఉచిత మొబైల్ ఎక్సరే మరియు తెమడ సేకరణ శిబిరం నిర్వహించబడింది. జిల్లా అధికారి డాక్టర్ గోపాలరావు, క్షయ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్ సూచనల మేరకు ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ సాంకేతికతో కూడిన మొబైల్ ఏజస్ట్ ఎక్రే స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరంలో 148 మందికి పరీక్షలు నిర్వహించారు. ముందస్తుగా సమాచారం ఇచ్చి అనుమానితులను శిబిరం వద్దకు రప్పించి తెమడ సేకరణ కూడా చేపట్టారు. షేర్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని దగ్గు, జ్వరం, డయాబెటిస్, హైపర్ టెన్షన్ వంటి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆధునిక ఏఐ టెక్నాలజీతో కేవలం ఐదు నిమిషాల్లో పరీక్ష పూర్తవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీ లెటర్ ఇండియా డిస్టిక్ కో ఆర్డినేటర్ టి రాజు, ఎక్రే టెక్నీషియన్ సంతోష్, టీవీ సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, పీహెచ్ఎన్ యాకమ్మ, హెచ్ఈఓ కోటిరెడ్డి, హెచ్ వి రామలక్ష్మి ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐ టి డి ఏ లో ఏం జరుగు తుందో...?!!

- **అవినీతి మయంగా మారిన గిరిజనభివృద్ధి పనులు,,**
- **అధికారులు చేతివాటం చూపుతున్నవైనం,,**
- **పనులపై పట్టింపెలేకుండా పోయిందా?,,**
- **ఆశ్రమపాఠశాలఅభివృద్దిని ఏ నాడైన పట్టించు కుంటెనా,,?**
- **పీ ఓ ఉంటెనెఅధికారులు,లే కుంటె గైర్హాజరే,,,**
- **ఈవారంలొ ట్రైబల్ కమీష నర్ రాక,,?**
- **ఐటిడి ఏ వ్యవహారంపై ఇంటలీ జెన్స్ ఆరా!**



**ఏటూరునారం క్రైం**
**డిడి9వార్త ఫిబ్రవరి 20**
ఆదివాసీల అభివృద్ధి కోసం నెలకొల్పిన ఐటిడి ఏ లో ఏం జరుగుతుందో? అని ప్రశ్నిస్తున్నారు,,ఏనాడైనా కార్యాలయంలో శాఖలవారిగా అధికారులు ఏ ఒక్కరోజైనా శ్రద్ధపెట్టి పనిచేస్తె కథా ఫైల్లుకదిలేది పేరుకే పీ ఓ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నారు ఆ అర్జీలను శాఖలవారీగా తీసుకుని ఏనాడైనా పరిశీలిస్తె కథా పరిస్కారం అయ్యేది, గ్రీవెన్స్ లొ లబ్ధిదారులు ఇచ్చిన దరఖాస్తులు పరిస్కరించారా? అని ఎప్పుడైన అధికారులను పీ ఓ అడిగితె కథా అసలు విషయం బయట కొచ్చేది అని గిరిజన సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు

**ఆశ్రమపాఠశాలలపై పట్టింపేది,,?**
ఏజెన్సీగ్రామాలలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలల నిర్వహన ఏ విధంగా ఉంది అనేది పట్టింపులేకుండా పోయిందనె ఆరోపనలు వస్తున్నాయి, సమస్యలవలయంగా మారాయి, ఆట,,పాటలు క్రీడల్లొ జిల్లాస్తాయి,,రాష్టస్తాయిలొ రాణించి పథకాలు సాదించిన విద్యార్థులను ఐటిడి ఏ అధికారులు ఎప్పుడైన అభినందించి ప్రోత్సహించితె కథా వాల్లు ఇంకా ఉత్సాహంతొ జాతీయ,,అంతర్జాతీయి స్తాయిలొ పట్టుదలతొ రానించేది, అధికారుల ప్రోత్సాయం అడవిలొ కాసినవెన్నెల వలెనె మారిందనె విమర్సలు వస్తున్నాయి ఐటిడి ఏ లొ విద్యాభివృద్ధి అధికారులు, కార్యాలయ నిర్వహన పై అధికారులు ఉన్నప్పటికి ఏం లాభం అన్నచందంగా మారిందంటున్నారు,,

**గాడితప్పిన పాలనగా మారె!**
అధికారుల పరిపాలనా గాడితప్పిపోయిందనెవిధంగా మారింది, ఎప్పుడు పీ ఓ ఆపీసు నుంచి బయటకు వెల్లిపోతారా? మనం బయటకు పోదాం కాలక్షేపానికి అనెవిధంగా అధికారులు మారారు ఆపీసుల వద్ద అటెండర్లు,,గుమస్తాలె తప్ప అధికారులు ఓ గంట,,ఓ రోజు విధులు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయా? అనెప్రశ్నలు వినిపిస్తున్నాయి ,,గడసిన 6 నెలల కిందట మద్యాహ్నం నుంచి 4 గంటల వ్యవదిలొ ఆపిసులొ పీ ఓ లేరు ఆసమయంలొ ఆయాశాఖల అధికారులు మద్యాహ్నమె కార్యాలయ తలుపు తీసిబయటకు పోయారు కోతుల గుంపు ఆపీసులొకి వెల్లి టేబుల్స్ ఉన్న ఫైల్లు,,అర్జిదారులు ఇచ్చిన దరఖాస్తులు చింపుసిందులేశాయి ఈవిషయం కాస్తా సోషల్ మీడియలొ వైరల్ అయింది ఆ నోట ఈ నోటా కమిషనర్ దృష్టికి వెల్లింది, ఈ వారంలొ ట్రైబల్ కమీషనర్ ఐ టి డి ఏ ను సంధర్సించనున్నట్లు తెల్సింది అంతెకాకుండా ఇంటలీజెన్స్ అధికారుల దృష్టికి కూడా వెల్లినట్లు సమాచారం, ఈవ్యవహారంపై గిరిజన సంఘాల నాయకులు ఆందోళన చేపట్టున్నట్లు తెలిపారు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇన్ఫోసిస్ సంస్థ చేయూత

- **తరిగొప్పుల మండలం లో కేజీబీవీ**
- **చిల్పూర్ మండలం కేజీబీవీ స్కూల్ కి కంప్యూటర్ల బహుకరణ**

**జనగాం ఫిబ్రవరి 20(డిడి 9 వార్త)**

జనగామ జిల్లా, తరిగొప్పుల మండలంలో కేజీబీవీ మరియు చిల్పూర్ మండలం కేజీబీవీ స్కూల్ కి ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ కంపెనీలో మేనేజర్ గా పనిచేస్తున్న శ్రీమతి రాపాక స్వాతి మరియు CSR కో ఆర్డినేటర్ రాపాక నాగరాజు గారు పాఠశాలకు కంప్యూటర్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వాతినాగరాజు గారు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం మరింత అందుపుచ్చుకోవడానికి ఉపయోగపడే సాధనమైన కంప్యూటర్లు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో ఉంటే పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా అన్ని రంగాలలో రాణించగలుగుతారు, బాలికలు మరియు మహిళలు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని నేర్చుకున్నట్లయితే వారు ఆర్థికంగా మంచి ఉన్నత స్థితిలో ఉండటమే కాకుండా వారి కుటుంబాన్ని కూడా ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారు అని ఆలోచన కలిగి ఉన్న ఇన్ఫోసిస్ ఫౌండర్ అయినటువంటి సుధా మూర్తి గారి ఆశయం మేరకు కంప్యూటర్లు అందజేయడం జరిగింది అని అన్నారు. విద్యార్థులు ఈ కంప్యూటర్ల ను ఉపయోగించుకుని చక్కటి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సునీత మరియు ప్రశాంతి GCDO గౌసియా మేడం, పాఠశాల ఉపాధ్యాయులు,ఉపేంద్ర, కవిత, సంధ్యారాణి సరస్వతి, ఉషారాణి స్వరూప దివ్య , సింధూజ హేమలత, సోనీ, రజిత శిలజ స్రవంతి మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# ప్రభుత్వ ఉపాధ్యాయుడా? రియల్ ఎస్టేట్ బ్రోకరా?

- **చిట్టీలు ఫైనాన్స్ వ్యాపారం ఫోన్లో కాలక్షేపం?**
- **ఖమ్మంపాడు గ్రామస్తుల సగటు సందేహం**
- **ప్రశ్నార్థకంగా మారిన పేద విద్యార్థులు భవిష్యత్తు...**

**మధిర,ఫిబ్రవరి20,(డీడీ9 వార్త):**

అవును ప్రభుత్వ ఉపాధ్యాయుడు ముందు తరాలకు ఆదర్శంగా ఉండాల్సిన ఖమ్మంపాడు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల నందు విధులు నిర్వర్తిస్తున్న రేగళ్ల బ్రహ్మారెడ్డి అను ఉపాధ్యాయుని చూస్తే గ్రామస్తులకు ఇదే సందేహం కలుగుతుందని ఖమ్మంపాడు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

20 ఫిబ్రవరి 2026 ఉదయం 11 గంటల సమయంలో విద్యార్థుల సూచన మేరకు స్థానికులు ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించగా ఉదయాన్నే స్కూలుకు హాజరై ఎఫ్ఆర్ఎస్ హాజరు వేసుకొని సమయాన్ని కనుగుణంగా క్లాసులకు హాజరు కావాల్సిన ఉపాధ్యాయుడు రేగళ్ల బ్రహ్మారెడ్డి ప్రతిరోజు లాగానే అలవాటుగా రియల్ ఎస్టేట్ పనిపై ఖమ్మం వెళ్ళినట్టు సమాచారం అందుకున్న స్థానికులు ఎక్కడ అని ప్రశ్నించగా సారు అందుబాటులో లేరు బయట చిన్న పని మీద వెళ్లారు అంటూ ప్రధానోపాధ్యాయులు ఆర్ వి సత్యనారాయణ బదులిచ్చారు. స్థానికులు బాజినేని వెంకట నరసయ్య వాడిత్యాలాలు అంగడాల అమరయ్య అనువారు సార్ వచ్చేంతవరకు మేము ఎదురు చూస్తాము అని చెప్పగా కొంత సమయం గడిచిన తర్వాత ప్రధానోపాధ్యాయులు ఆర్వీ సత్యనారాయణ నవ్వుతూ వచ్చి సార్ నాకు ఆన్లైన్లో సెలవు పెడుతున్నట్లు మెయిల్ పంపించారు కాబట్టి సాయంత్రం సమయంలో స్కూలుకు రావడం లేదు దయచేసి మీరు వెళ్ళండి అంటూ పంపించే ప్రయత్నం చేశారు. గతంలో కూడా రేగళ్ల బ్రహ్మారెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు క్లాసులు బోధించు సమయంలో ఫోన్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు గురించి ఫోన్లో మాట్లాడుకుంటూ విద్యార్థులకు కేటాయించాల్సిన సమయాన్ని తన సొంత వ్యాపారాల కోసం లేదా ఫోన్లో చర్చించడం కోసం చేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపించిన సందర్భంలో విషయం బయటకు రాకుండా మేనేజ్ చేసుకున్నారు. తన రాజకీయ పలుకుబడితో ప్రధానోపాధ్యాయులు మరియు రేగళ్ల బ్రహ్మారెడ్డి కలిసి పరస్పర సహకారంతో స్కూలుకు వచ్చి ఎఫ్ఎసి హాజరు తీసుకొని సొంత పనులపై వెళ్లడం పరిపాటి అవుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తల్లిదండ్రులు ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై రాజకీయ ఒత్తిళ్లు తీసుకువచ్చి నోరుమూపించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సుమారుగా 75 మంది పేద విద్యార్థులు స్ట్రెంత్ ఉన్న ఖమ్మంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో సేవలు అందించేందుకు ఎనిమిది మంది ఉపాధ్యాయులు కేటాయించగా ఒకరు డిప్యూషన్ పై వెళ్లగా ఏడుగురు ఉపాధ్యాయులు నికరంగా విద్యార్థులకు క్లాసులు బోధించాల్సి ఉంది కానీ రెగ్యులర్గా ఉపాధ్యాయులందరూ హాజరవుతున్నట్టు హాజరు పట్టిక ఉంటుంది వాస్తవానికి తరగతి గదిలో క్లాసులు బోధించే ఉపాధ్యాయుల సంఖ్య అందుకు భిన్నంగా ఉంటుంది. తరగతి గదిలో ఏం జరుగుతుందో తెలియని పసి పిల్లల తమ గురించి ఎవరికీ చెప్పరు అనే ధైర్యంతో ప్రధానోపాధ్యాయులు m,ఉపాధ్యాయులు తమ సొంత పనులపై బిజీగా ఉండడం వల్ల విద్యార్థుల చదువు గాలికి వదిలేసినట్లు అవుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్న స్కూల్లో సిలబస్ కూడా నామమాత్రంగానే నడుస్తుందని అన్నారు. విద్యార్థులకు చట్టబద్ధంగా అందాల్సిన విద్యను నిర్లక్ష్యం ద్వారా పక్కదారి పడుతుంటే గ్రామస్తులు ఎలా స్పందించాలో ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కావట్లేదని అన్నారు. ఇప్పటికే గ్రామంలో ప్రజలు ప్రభుత్వ ఉద్యోగి బ్రహ్మారెడ్డికి రియల్ ఎస్టేట్లో మంచి అనుభవం ఉందని పలగాని వెంచర్ సాయి నగర్ లో వెంచర్ కృష్ణాపురంలో వెంచర్ ఇలా పలు వెంచర్లను సక్సెస్ఫుల్గా రన్ చేస్తున్నారని ఇతర ఎక్కడైనా ప్రదేశాల్లో మంచి ప్లాట్లు కావాలంటే బ్రహ్మారెడ్డిని సంప్రదించాలని అంటున్నారని తెలియజేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల కు విద్యాబుద్ధులు నేర్పించడం కంటే వ్యక్తిగతంగా వ్యాపారలావాదేవీలను పై దృష్టి పెడుతున్న స్కూల్ సమయంలో కూడా వ్యాపారం పైనే దృష్టి పెట్టి విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులపై తగిన విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




# వార్డు మెంబర్లకు కూడా గౌరవ వేతనం ఇవ్వాలి..

**ఫిబ్రవరి 20 డిడి 9 వార్త వెంకటాపురం.**

గ్రామపంచాయతీలో కొత్త పాలకవర్గం ఏర్పాటు అనంతరం గ్రామాభివృద్ధి కార్యక్రమాలులో భాగంగా సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు వార్డ్ మెంబర్లు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో శ్రమను, సమయాన్ని వెచ్చిస్తున్న నేపథ్యంలో వారికి కూడా నెలకు రూ.3000 గౌరవ వేతనం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ పాత్రాపురం రైతు వేదికకు వచ్చిన అడిషనల్ కలెక్టర్కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండలం బర్లగూడెం, పాత్రపురం వివిధ గ్రామాల వార్డ్ నెంబర్లు పాల్గొనడం జరిగింది.





# ఇసుక క్వారీలో ఆదివాసులకు అన్యాయం...

- **అధికారులకు తుడుం దెబ్బ భూమిపుత్ర వినతిపత్రం..**

**ఫిబ్రవరి 20 డిడి9 వార్త వెంకటాపు-రం.**

వెంకటాపురం మండలం మురవానిగూడెం ఇసుక క్వారీలో అబ్బాయిగూడెం గ్రామానికి చెందిన కొందరు ఆదివాసులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా సొసైటీ సభ్యులు అడ్డుకుంటున్నారన్న ఆరోపణలపై తుడుం దెబ్బ భూమిపుత్ర ఆదివాసి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ములుగు జిల్లా అదనప కలెక్టర్, మండల ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్ఐలకు వేరువేరుగా ఫిర్యాదు చేస్తూ స్థానిక ఆదివాసులకు న్యాయం చేయాలని, ఇసుక క్వారీలో వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనం రామచందర్ రావు, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు చింత సోమరాజు, జిల్లా కార్యదర్శి కుచ్చంటి చిరంజీవి, మండల కార్యదర్శి ఉండం రామచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.



# గోవర్ధనగిరిలో రైతుల ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

**జనగామ ఫిబ్రవరి 20(డిడి 9 వార్త) బ్యూరో**

జనగాం జిల్లాలో రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామంలో నిర్వహిస్తున్న రైతుల ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాన్ని సందర్శించి నమోదు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు.

రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలు, సందేహాలను తెలుసుకున్నారు. ఆధార్, భూ పత్రాలు తదితర అవసరమైన పత్రాల పరిశీలన సక్రమంగా జరుగుతుందా లేదా అని అధికారులను ఆరా తీశారు. నమోదు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

అర్హులైన ప్రతి రైతు పేరు నమోదు కావాలని, ఎవరూ మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు



## కెనాల్ కాలువలో తుంగను తొలగింపు

**జనగామ ఫిబ్రవరి 20( డిడి 9 వార్త )**

ఈరోజు గౌరవ శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి గారి ఆదేశాల మేరకు నిన్న అధికారులకు తెలుపగా నేడు బొమ్మకూర్ రిజర్వాయర్ నుండి మెయిన్ కెనాల్ ద్వారా మండలంలోని పలు గ్రామాలకు మేకల గట్టు ఆంధ్ర తండ గిద్ద బండ తండ పొట్టి గుబ్బెడి తండా మంగలి బండ తండ కొత్తగూడెం కిలా షాపూర్ కెనాల్ కాలువలో తుంగను చెత్తాచెదారం తీయడానికి ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు , జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ ,నాముల బుచ్చయ్య, గాదే మహేందర్ రెడ్డి, నర్మెట ఇరిగేషన్ ఏఈ సుకన్య, పలు గ్రామాల సర్పంచ్లు మరియు అధ్యక్షులు రైతులు , పాల్గొనడం జరిగింది...

## హామీలు కాగితం మీదే.. 17 ఎకరాల భూమి ఎక్కడ..?

- **వారసత్వం ద్వారా వచ్చిన భూమిలోకి వెళ్ళనివ్వట్లేదు.**
- **ఒంటరి మహిళ ఆవేదన..**



**ఫిబ్రవరి 20 డిడి 9 వార్త దుమ్ముగూడెం.**

దుమ్ముగూడెం మండలంలో కుటుంబ ఆస్తి వివాదం మరింత ముదిరిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితురాలు అయ్యపు రెడ్డి సూర్యవతి రమామణి తెలిపిన వివరాల ప్రకారం, తన మామగారు వీలునామా ద్వారా పంచి ఇచ్చిన భూమిలోకి వెళ్లనివ్వకుండా తన మరిది కుటుంబ సభ్యులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. బాధితురాలు అయ్యప్ప రెడ్డి సూర్యావతి రామమణి తెలిపిన వివరాల ప్రకారం, తన భర్త అయ్యప్ప రెడ్డి ఆంజనేయ ప్రసాద్ కుటుంబానికి చెందిన సుమారు 40 ఎకరాల భూమిలో తనకు రావాల్సిన వాటాను ఇవ్వకుండా తన మరిది అయ్యప్ప రెడ్డి అప్పాజీ మరియు వారి కుటుంబ సభ్యులు మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. కుటుంబ ఆస్తి పంచకం విషయంలో తనకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ ఒక మహిళ ప్రజాప్రతినిధులు, అధికారులను ఆశ్రయించిన ఘటన దుమ్ముగూడెంలో వెలుగులోకి వచ్చింది. తన మామగారు అయ్యప్ప రెడ్డి నాగభూషణం ఆస్తిని కుటుంబ సభ్యుల సమక్షంలో పంచిపెట్టారని, అప్పటి వీలునామా కూడా ఉన్నదని ఆమె పేర్కొన్నారు. ఆ సమయంలో తన భర్త జీవించి ఉన్నారని తెలిపారు. తన భర్త మరణానంతరం ఆస్తి మొత్తం తమవేనని చెబుతూ, తాను వారసురాలు కాదని కొందరు అబద్ధ ప్రచారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికే న్యాయ పోరాటం కొనసాగుతోందని, కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నదని తెలిపారు. ఇటీవల తన స్వాధీనంలో ఉన్న భూమిలోకి కొంతమంది వ్యక్తులను తీసుకువచ్చి అక్రమంగా ప్రవేశించి బయటకు వెళ్లగొట్టారని ఆమె ఆరోపించారు. ఈ వ్యవహారంలో కొంతమంది అధికారులు సహకరించడం లేదని కూడా పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన పంచాయితీలో తనకు 17 ఎకరాలు ఇవ్వాలని సూచనలు వచ్చినప్పటికీ, అవి అమలు కాలేదని తెలిపారు. ప్రభుత్వం తనను చట్టబద్ధ వారసురాలిగా గుర్తించి కుటుంబ పెన్షన్ కూడా ఇస్తోందని, అయినప్పటికీ తన పిల్లలకు వారి తాత ఆస్తి దక్కకుండా కుట్ర జరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## గ్రామీణ స్థాయి నుంచే అంతర్జాతీయ ఛాంపియన్లుగా తయారు చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం ఎంపీ డా.కడియం కావ్య

**జనగామ ఫిబ్రవరి 20 (డిడి 9 వార్త )**




హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 2వ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్-రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలను స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల నుంచే క్రీడా ప్రతిభను వెలికితీసి, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే విధంగా క్రీడాకారులను తయారు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. 2036 ఒలింపిక్స్‌లో భారత్‌కు పతకాలు సాధించే దిశగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. అథ్లెటిక్స్ విభాగాన్ని హనుమకొండకు కేటాయించినందుకు ముఖ్యమంత్రికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. క్రీడలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని, విద్యతోపాటు క్రీడలు కూడా అవసరమన్నారు. ఆటల్లో గెలుపు-ఓటములు సహజమని, ఆటల్లో పాల్గొనడమే ఒక విజయం అనే భావనతో ముందుకు సాగాలని సూచించారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెరుగుతుందని, మెంటల్ ఫిట్నెస్, ఫిజికల్ ఫిట్నెస్ రెండూ అత్యంత ముఖ్యమని చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు కీలకమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎమ్మెల్యే గారి కృషితో సింథటిక్ ట్రాక్, బాక్సింగ్ స్టేడియం వంటి సదుపాయాలు పూర్తయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి అశోక్, జనరల్ సెక్రటరీ సారంగపాణి, వైస్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, SGF సెక్రెటరీ ప్రతాప్, పిఈటి అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, ఏసీపీ నరసింహారావు, ఇతర క్రీడా అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మ సాగర్ ప్రాజెక్టులో ఇనుము చోరీ: ఒకరు పట్టివేత

- **ట్రాక్టర్‌తో సహా పట్టుకున్న అధికారులు**
- **నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు**



**అశ్వాపురం, ఫిబ్రవరి 20 (డిడి9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతమ్మ సాగర్ మల్టీపర్పస్ ప్రాజెక్టులో ఇనుము చోరీ కలకలం సృష్టించింది. ప్రాజెక్టు పనులు చేపడుతున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ (L&T) స్టాక్ యార్డ్ నుండి ఇనుప సామాగ్రిని తరలిస్తుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

వివరాల్లోకి వెళ్తే..

అమ్మగారిపల్లి గ్రామానికి చెందిన నేలపట్ల రవీందర్ రెడ్డి అనే వ్యక్తి శుక్రవారం ఎల్ అండ్ టీ స్టాక్ యార్డ్‌లోని ఇనుమును దొంగిలించి ట్రాక్టర్ లో తరలిస్తుండగా, అప్రమత్తమైన అధికారులు అమ్మగారిపల్లి సమీపంలో అతడిని అడ్డుకున్నారు. పట్టుబడిన ఇనుము విలువ సుమారు 80 వేల రూపాయలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

చోరీకి గురైన ఇనుముతో పాటు రవాణాకు ఉపయోగించిన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఎల్ అండ్ టీ సెక్యూరిటీ జనరల్ మేనేజర్ జయంతో చక్రవర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్ రెడ్డి తెలిపారు.

ముఠా వెనుక అసలు దొంగలెవరు?

కాగా, సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నుండి గత కొంతకాలంగా టన్నుల కొద్దీ ఇనుము మాయమవుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. దొంగిలించిన ఇనుమును మణుగూరులోని పాత ఇనుప కొట్టుల్లో విక్రయిస్తూ కొందరు లక్షలాది రూపాయలు గడిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఘటనపై లోతైన విచారణ జరిపి, ఈ ఇనుము దొంగతనాల వెనుక ఉన్న సూత్రధారులను పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి మహర్దశ

**ఫిబ్రవరి 20 (డిడి9 వార్త)**




తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి మహర్దశ పట్టనుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత & జౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పాల్వంచమర్రి గ్రామంలో ఉద్యాన & పట్టు పరిశ్రమ శాఖతో పాటు హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సింగిరెడ్డి బలరాం యొక్క ఆరున్నర ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆయిల్ పామ్ సాగు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే దేశవ్యాప్తంగా సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఈ పంట రైతుల కుటుంబాలను ఆర్థికంగా బలపరుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.88 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ఉన్నదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 32,923 మంది రైతులు 1,05,455 ఎకరాల్లో ఈ పంట సాగును చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.25 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రూ.456 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తుండగా, సిద్దిపేట జిల్లా నర్మేట్టలో నిర్మాణం పూర్తయిన ఫ్యాక్టరీ త్వరలో అందుబాటులోకి రానుందని మంత్రి చెప్పారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను సాగు చేస్తూ రైతులు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ పంట నాలుగు సంవత్సరాల్లో దిగుబడిని ఇవ్వడం ప్రారంభించి 30 నుంచి 40 సంవత్సరాల పాటు ఆదాయం అందిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా అంతరపంటల ద్వారా కూడా అధిక లాభాలను పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టాలనుకునే రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు, ఎరువులు, డ్రిప్ సౌకర్యాలను ప్రభుత్వం రాయితీ మీద అందిస్తుందని, రైతుకు ఎకరాకు రూ.51,000 సబ్సిడీ రూపంలో అందచేయడం జరుగుతున్నదని, అందుబాటులో ఉన్న ఈ అవకాశాలను వినియోగించుకుని రైతులు పెద్దఎత్తున ఆయిల్ పామ్ సాగును చేపట్టాలని మంత్రి సూచించారు. కామారెడ్డి జిల్లాలో 20 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ పంట ద్వారా ఎకరానికి సంవత్సరానికి రూ.2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశముందని, మార్కెట్ సమస్యలు లేకుండా సాగు చేయగల పంట ఇదేనని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల మాదిరిగా కామారెడ్డి జిల్లా కూడా ఆయిల్ పామ్ సాగులో ముందంజలో నిలవాలని సూచించారు. హిందుస్థాన్ యూనిలీవర్ ప్రతినిధి వరుణ్ మెహత మాట్లాడుతూ కంపెనీ తరపున సాగు, మార్కెటింగ్‌కు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు.